1. వాస్తవ సంఖ్యలు

కీలక భావనలు

వాస్తవ సంఖ్యలు కరణీయ, అకరణీయ సంఖ్యల సమ్మేళనము వాస్తవ సంఖ్యలను R చే సూచిస్తాము.

1. యూక్లిడ్ భాగహార న్యాయం $a = bq + r, o < r < b$ అయ్యే విధంగా ధనపూర్ణ సంఖ్యలు a మరియు b ల జతకు అనుగుణంగా q మరియు r లు ఏకైక పూర్ణ సంఖ్యలు వ్యవస్థితం అవుతాయి.

2. అంకగణిత ప్రాథమిక సిద్ధాంతం ప్రకారం "ప్రతి సంయుక్త సంఖ్యను ప్రధాన సంఖ్యల కారణాంకాల లబ్దంగా వ్యక్తపరచవచ్చును మరియు ప్రధానకారణాంకాల వరుసక్రమం ఏదైనప్పటికీ ఇది ఏకైకం" అని నిర్వచించవచ్చును.

3. p ఒక ప్రధాన సంఖ్య మరియు a ఒక ధనపూర్ణ సంఖ్య అయి వుండి a^2 ను p నిశ్శేషంగా భాగిస్తే అప్పుడు a ను p నిశ్శేషంగా భాగిస్తుంది.

4. x ఒక అకరణీయ సంఖ్య మరియు దీని దశాంశ రూపం ఒక అంతమైదే దశాంశం అయినప్పుడు x ను p,q లు పరస్పర ప్రధానాంకాలు అయివున్న $\frac{p}{q}$ రూపంలో వ్యక్తపరచవచ్చును మరియు p మరియు q యొక్క ప్రధాన కారణాంకాల లబ్దం $2^n 5^m$ అగును ఇందులో n,m లు రుణేతర పూర్ణసంఖ్యలు.

5. n,m లు రుణేతర పూర్ణ సంఖ్యలు మరియు p యొక్క ప్రధాన కారణాంకాల లబ్ద రూపం $2^n 5^m$ కలిగినటువంటి అకరణీయ సంఖ్య $x = \frac{p}{q}$ అయిన, x యొక్క దశాంశరూపం ఒక అంతమయ్యే దశాంశం అగును.

6. n, m లు రుణేతర పూర్ణ సంఖ్యలు మరియు q యొక్క ప్రధాన కారణాంకముల లబ్దం $2^n 5^m$ రూపంలో లేకుంటే, అకరణీయ సంఖ్య $x = \frac{p}{q}$ అయిన, x యొక్క దశాంశరూపం ఒక అంతం కాని ఆవర్తన దశాంశం అగును.

7. a, x లు ధన పూర్ణ సంఖ్యలు మరియు $a \neq 1$ అయివుండి $a^n = x$ అయిన మనం $\log_a x = n$ అని నిర్వచిస్తాం.

8. సంవర్గమాన న్యాయాలు

   i) $\log_a xy = \log_a x + \log_a y$ ii) $\log_a \frac{x}{y} = \log_a x - \log_a y$

   iii) $\log_a x^m = m \log_a x$

9. సంవర్గమానాలను అన్ని రకాల గణిత ప్రక్రియలలో ముఖ్యంగా ఇంజనీరింగ్, సైన్సు, వ్యాపారం, అర్థ శాస్త్రంలో విరివిగా వినియోగిస్తారు.

10. రెండు కరణీయ సంఖ్యల మొత్తం ఎల్లప్పుడూ కరణీయ సంఖ్య కాకపోవచ్చును.

a, b లు రెండూనూ కరణీయ సంఖ్యలుగా $a=\sqrt{2}$ మరియు $b=-\sqrt{2}$ గా తీసుకుంటే $a+b=0$ అగును. ఇది ఒక అకరణీయ సంఖ్య.

11. రెండు కరణీయ సంఖ్యల లబ్దం ఎల్లప్పుడూ కరణీయం కాకపోవచ్చును.

ఉదాహరణకు a, b లు రెండు కరణీయ సంఖ్యలుగా $a=\sqrt{2}$ మరియు $b=\sqrt{8}$ గా తీసుకుంటే $ab=\sqrt{16=4}$ ఇది ఒక అకరణీయ సంఖ్య.

12. ఒక అకరణీయ, కరణీయ సంఖ్యల మొత్తం లేదా భేదం మరొక కరణీయ సంఖ్య మరియు

13. ఒక శూన్యేతర అకరణీయ, కరణీయ సంఖ్యల లబ్దం మరియు భాగఫలం కూడా మరొక కరణీయ సంఖ్య అగును.

అభ్యాసం

1. యూక్లిడ్ భాగహార శేషవిధి ఆధారంగా జతల గ.సా.భా.ను కనుగొనండి.

i) 900 మరియు 270

సాధన. 900 ను 270చే భాగించగా శేషము 90 వస్తుంది. దీనిని

900 = 270 × 3 + 90

పైదానిలోని భాజకం 270 మరియు శేషము 90పై యూక్లిడ్ం భాగహార న్యాయాన్ని అనువర్తింపచేయగా దానిని

270 = 90 × 3 + 0

పైదానిలో శేషము ‘0’ వచ్చింది. ఇంకా ఈ సాధనను ముందుకు కొనసాగించలేము.

90 అనేది సంఖ్యలు 900 మరియు 270లను నిశ్శేషంగా భాగిస్తుంది.

$\therefore$ వాటి గ.సా.భా. 90

ii) 196 మరియు 38220

సాధన. 38220ను 196చే భాగించగా శేషము 0 వస్తుంది.

దీనిని 38220 = 196 × 195 + 0

పైదానిలో శేషము ‘0’ వచ్చింది. ఇంకా ఈ సాధనను ముందుకు కొనసాగించలేము.

196 అనేది సంఖ్యలు 196 మరియు 38220లను నిశ్శేషంగా భాగిస్తుంది.

$\therefore$ వాటి గ.సా.భా. 196

iii) 1651 మరియు 2032

సాధన. 2032ను 1651చే భాగించగా శేషము 381 వస్తుంది.

దీనిని

2032 = 1651 × 1 + 381

పైదానిలో విభాజకం 1651 మరియు శేషము 381 పై యూక్లిడ్ భాగహార న్యాయాన్ని అనువర్తింపజేయగా దానిని

$381 = 127 \times 3 + 0$

పైదానిలో శేషము '0' వచ్చింది. ఇంకా ఈ సాధనను ముందుకు కొనసాగించలేము.

127 అనేది సంఖ్యలు 1651 మరియు 2032లను నిశ్శేషంగా భాగిస్తుంది.

$\therefore$ వాటి గ.సా.భా. 127.

2. q ఏదైనా ఒక పూర్ణ సంఖ్య అయినప్పుడు ప్రతి ధనబేసి పూర్ణసంఖ్య $6q + 1$ లేదా $6q + 3$ లేదా $6q + 5$ రూపంలో ఉంటుందని చూపుము.

సాధన. a ఏదైనా ధనబేసి పూర్ణసంఖ్య అనుకొందాం.

భాగహార శేష విధిని a మరియు $b = 6$ పై అనువర్తింపచేయగా.

$0 \leq r < 6$, కావున శేషంను 0, 1, 2, 3, 4, 5 అవుతాయి.

వీటి ఆధారంగా a యొక్క విలువలు $6q$ లేదా $6q + 1$ లేదా $6q + 2$ లేదా $6q + 3$ లేదా $6q + 4$ లేదా $6q + 5$ లేదా (q భాగఫలానికి కావచ్చు).

a భేసిసంఖ్య కావున $6q, 6q + 2$ మరియు $6q + 4$లు బేసి సంక్యలు అయ్యే అవకాశం లేదు. (ఇవన్నీ 2 చే నిశ్శేషంగా భాగిస్తాయి)

$\therefore$ q ఏదైనా ఒక పూర్ణసంఖ్య అయినప్పుడు ప్రతి ధనబేసిపూర్ణ సంఖ్య $6q + 1$ లేదా $6q + 3$ లేదా $6q + 5$ రూపంలో ఉంటుంది.

3. ఏదైనా ధనపూర్ణసంఖ్య యొక్క వర్గం $3p$ లేదా $3p + 1$ రూపంలో ఉంటుందని యూక్లిడ్ భాగహార శేష విధి ఆధారంగా చూపుము.

సాధన. a అనేది ఏదైనా ధనపూర్ణబేసిసంఖ్య కనుగొనుము. యూక్లిడ్ భాగహార శేషవిధిని a మరియు $b = 3$ పై అనువర్తింపచేయగా

$0 \leq r < 3$ కావున శేషంను 0, 1, 2

వీటి ఆధారంగా a యొక్క విలువలు $3m$ లేదా $3m + 1$ లేదా $3m + 2$ ఇక్కడి m భాగపలము.

$(3m)^2 = 9m^2$

దీనిని $3p$ రూపంలో రాయవచ్చును. 9, 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

$$(3m + 1)^2 = 9m^2 + 6m + 1$$
$$= 3\,(3m^2 + 2m) + 1$$

దీనిని $3p + 1$ రూపంలో రాయవచ్చును.

$9m^2+6m$ దీనిని $3\,(3m^2+2m)$ గా రాయవచ్చు.

ఇది 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

$$(3m + 2)^2 = 9m^2 + 12m+4$$
$$= 9m^2 + 12m + 3 + 1$$
$$= 3(3m^2+ 12m+ 3)$$

దీనిని $3p + 1$ గా రాయవచ్చును. $9m^2 + 12m+3$ అనేది $3(3m^2+ 4m+ 1)$గా ఉన్నప్పుడు 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

$\therefore$ ఏదైనా ధనపూర్ణ సంఖ్య యొక్క వర్గం $3p$ లేదా $3p + 1$ లేదా $3p + 2$ రూపంలో ఉంటుంది.

4. ఏదైనా ధనపూర్ణసంఖ్య యొక్క ఘనం 9m లేదా 9m+1 లేదా 9m+8 రూపంలో ఉంటుందని చూపుము.

సాధన. a ఏదైన ధనపూర్ణ సంఖ్య అనుకొందాం.

భాగహార శేషవిధిని a మరియు $b = 3$ పై అనువర్తింపచేయగా

$0 \leq r < 3$ కావున శేషంను 0, 1, 2 అవుతాయి.

వీటి ఆధారంగా a యొక్క విలువలు 3p లేదా 3p +1 లేదా 3p +2 (ఇక్కడ p భాగఫలము) కావచ్చును.

$(3p)^3 = 27p^3$ దీనిని 9m రూపంలో రాయవచ్చును.

ఇది 9చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

$$(3p + 1)^3 = 27p^3 + 29p^2 + 9p + 1$$
$$= 9 (3p^3 + 3p^2 + p) + 1$$

ఇది 9m+1 రూపంలో రాయవచ్చును.

$27p^3 + 27p^2 + 9p$ ను $9 (3p^3 + 3p^2 + p)$ గా వ్రాసిన ఇది 9చే భాగించబడుతుంది.

చివరగా $(3p + 2)^2 = 27p^3 + 54p^2 + 36p + 8$
$$= 9 (3p^3 + 6p^2 + 4p) + 8$$

దీనిని $9m + 8$ రూపంలో రాయవచ్చును.

$27p^3 + 54p^2 + 36p = 9 (3p^3 + 6p^2 + 4p)$ గా వ్రాసిన ఇది 9చే భాగించబడుతుంది.

ఏదైనా ధనపూర్ణసంఖ్య యొక్క ఘనం 9m లేదా $9m + 1$ or $9m + 8$ రూపంలో ఉంటుంది.

5. ఏదైనా ధనపూర్ణసంఖ్య n కు, n, $n + 2$ లేదా $n + 4$ లలో ఏదైనా ఒకటి మాత్రమే 3చే భాగింపబడుతుందని చూపుము.

సాధన. ఏదైనా ధనపూర్ణ సంక్య యొక్క రూపం 3q లేదా $3q + 1$ లేదా $3q + 2$, q ఏదైనా ఒక పూర్ణ సంఖ్య అయిన ఈ క్రింది సందర్భాలలో ఒకటి మాత్రమే 3చే భాగింపబడుతుంది.

సందర్భాలు:

సందర్భం

(i) $n = 3q$ అయినపుడు

ఈ సందర్భంలో $n = 3q$ అనేది 3చే నిశ్శేషంగా భాగింపబడుతుంది.

$n = 3q$

$\Rightarrow n + 2 = 3q + 2$

$\Rightarrow n + 2$ ను 3చే భాగించగా శేషము 2 వస్తుంది.

$\Rightarrow n + 2$ 3చే నిశ్శేషంగా భాగింపబడదు.

n, 3చే నిశ్శేషంగా భాగింపబడుతుంది. కాని $n + 2$ మరియు $n + 4$ లు 3చే నిశ్శేషంగా భాగింపబడవు.

సందర్భం (ii): $n = 3q + 1$ అయినప్పుడు

ఈ సందర్భంగా $n = 3q + 1$

$\Rightarrow$ n ను 3చే భాగించగా శేషము 1 వస్తుంది.

$\Rightarrow$ n, 3చే నిశ్శేషంగా భాగింపబడదు.

$n = 3q + 1$

$n + 2 = (3q + 1) + 2 = 3q + 3 = 3 (q+1)$

$\Rightarrow$ n + 2, 3చే నిశ్శేషంగా భాగింపబడుతుంది.

$n = 3q + 1$

$\Rightarrow n + 4 = 3q + 1 + 4 = 3q + 5 = 3 (q + 1) + 2$

n + 4ను 3చే భాగించిన శేషము 2 వస్తుంది.

$\Rightarrow$ n + 4, 3చే భాగించగా భాగింపబడదు.

n + 2, 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది. n మరియు n + 4 3చే నిశ్శేషంగా భాగించబడవు.

సందర్భము (iii): $n = 3q + 2$ అయినప్పుడు

ఈ సందర్భములో

$n = 3q + 2$

$\Rightarrow$ n ను 3చే భాగించగా వచ్చు శేషము 2

$\Rightarrow$ n, 3చే నిశ్శేషంగా భాగించబడదు.

$n = 3q + 2$

$\Rightarrow n + 2 = 3q + 2 + 2 = 3q + 4 = 3q + 3 + 1 = 3 (q+1) + 1$

$\Rightarrow$ n + 2, 3చే భాగించగా శేషము 1 వస్తుంది.

$\Rightarrow$ n + 2, 3చే నిశ్శేషంగా భాగింపబడదు.

$n = 3q + 2$

$n + 4 = 3q + 2 + 4 = 3q + 6 = 3 (q + 2)$

$\Rightarrow$ n + 4, 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

n + 4, 3చే నిశ్శేషంగా భాగించబడుతుంది. కాని n, n + 2లు 3చే భాగించబడవు.

6. క్రింది వానిలో ప్రతిసంఖ్యను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి.

సాధన. i) 140 $= 2 \times 70$

$= 2 \times 2 \times 35$

$= 2 \times 2 \times 5 \times 7$

$= 2^2 \times 5 \times 7$

ii) 156 $= 2 \times 78$

$= 2 \times 2 \times 39$

$= 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3 \times 13$

iii) 3825 $= 5 \times 765$

$= 5 \times 5 \times 153$

$= 5 \times 5 \times 3 \times 51$

$= 5 \times 5 \times 3 \times 3 \times 17$

$= 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

iv) 5005 = 5 x 1001
= 5 x 11 x 91
= 5 x 11 x 7 x 13
= 5 x 7 x 11 x 13

v) 7429 = 17 x 437
= 17 x 19 x 23

2. క్రింది పూర్ణసంఖ్యల యొక్క క.సా.గు మరియు గ.సా.కా లను ప్రధాన కారణాంకాల లబ్ధ పద్ధతిలో కనుగొనండి.

సాధన i) 12, 15 మరియు 21

12 $= 2 \times 2 \times 3 = 2^2 \times 3^1$

15 $= 3^1 \times 5^1$

21 $= 3^1 \times 7^1$

గ.సా.కా (12, 15 మరియు 21) $= 3^1 = 3$

= సంఖ్యల యొక్క సామాన్య కారణాంకముల కనిష్ఠ ఘాతాల లబ్ధం.

క.సా.గు(12, 15 మరియు 21)

$= 2^2 \times 3^1 \times 5^1 \times 7^1$

$= 4 \times 3 \times 5 \times 7$

$= 420.$

$2^2 \times 3^1 \times 5^1 \times 7^1$ = సంఖ్యల యొక్క సామాన్య కారణాంకముల గరిష్ఠ ఘాతాల లబ్ధం.

ii) 17, 23 మరియు 29

సాధన. 17, 23 మరియు 29 అనే సంఖ్యలు ప్రధాన సంఖ్యలు

∴ గ.సా.కా. (17, 23 మరియు 29) = 1

క.సా.గు. (17, 23 మరియు 29)

= 17 x 23 x 29 = 391 x 29 = 11339

iii) 8, 9 మరియు 25

సాధన. $8 = 2 \times 2 \times 2 = 2^3$

$9 = 3 \times 3 = 3^2$

$25 = 5 \times 5 = 5_2$

.... గ.సా.కా. (8, 9 మరియు 25) = 1

క.సా.గు (8, 9 మరియు 25

$= 2^3 \times 3^2 \times 5^2$

$= 8 \times 9 \times 25$

$= 72 \times 25 = 1800$

iv) 72 మరియు 108

సాధన. 72 = 2 x 36
= 2 x 2 x 18
= 2 x 2 x 2 x 9
= 2 x 2 x 2 x 3 x 3
$= 2^3 \times 3^2$

$108 = 2 \times 54$
$= 2 \times 2 \times 27$
$= 2 \times 2 \times 3 \times 9$
$= 2 \times 2 \times 3 \times 3 \times 3$
$= 2^2 \times 3^3$

గ.సా.కా (72 మరియు 108) $= 2^2 \times 3^2 = 4 \times 9 = 36$

క.సా.గు (72 and 108 $= 2^3 \times 3^3 = 8 \times 27 = 216$

v) 306 మరియు 657

సాధన. $306 = 2 \times 153$
$= 2 \times 3 \times 51$
$= 2 \times 3 \times 3 \times 17$
$= 2^1 \times 3^2 \times 17^1$
$657 = 3 \times 219$
$= 3 \times 3 \times 73 = 3^2 \times 73^1$

గ.సా.కా. (306 మరియు 657) $= 3^2 = 9$

క.సా.గు. (306 మరియు 657) $= 2^1 \times 3^2 \times 17^1 \times 73^1$
$= 2 \times 9 \times 17 \times 73$
$= 18 \times 17 \times 73$
$= 306 \times 73 = 22338$

3. n ఒక సహజ సంఖ్య అయిన 6^n సంఖ్య 'సున్న'తో అంతమగునో, కాదో సరిచూడండి.

సాధన. n సహజ సంఖ్యగా గల సంఖ్య 6^n సున్నతో అంతం కావాలంటే అది '5'చే నిశ్శేషంగా భాగించబడాలి. అంటే 6^n సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 5 ఒక ప్రధాన సంఖ్యగా ఉండాలి. కావున 2 మరియు 3 లు మాత్రమే 6^n సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో ఉన్నాయి.. అందుచే 6^n. యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 5 లేనందున, n ఏ సహజసంఖ్య విలువకైననూ 'సున్న'తో అంతము కాదు.

4. $7 \times 11 \times 13 + 13$ మరియు $7 \times 6 \times 5 \times 4 \times 3 \times 2 \times 1 + 5$ ఏ విధంగా సంయుక్త సంఖ్యలగునో వివరించండి.

సాధన. $7 \times 11 \times 13 + 13 \times 1 = 13 \times [7 \times 11 + 1]$
$= 13 \times [77 + 1]$
$= 13 \times 78$
$= 13 \times 2 \times 39$
$= 13 \times 2 \times 3 \times 13$

కావున $7 \times 11 \times 13 + 13$ ఒక సంయుక్త సంఖ్య.

5. $(17 \times 11 \times 2) + (17 \times 11 \times 5)$ అనేది ఒక సంయుక్త సంఖ్య అని ఏ విధంగా నిరూపిస్తావు? వివరించండి.

సాధన. $(17 \times 11 \times 2) + (17 \times 11 \times 5)$
$= (17 \times 11) \times [2 + 5]$

$= 17 \times 11 \times 7$

$= 17 \times 77 = 1309$

మొదటి సంఖ్య $17 \times 11 \times 2$ కు 17×11 ఒక కారణాంకము.

రెండవసంక్య $17 \times 11 \times 5$ కు 17×11 ఒక కారణాంకము.

17 మరియు 11 ఆ రెండు సంఖ్యలకు కారణాంకము.

$\therefore (17 \times 11 \times 2) + (17 \times 11 \times 5)$ ఒక సంయుక్త సంఖ్య.

6. 6^{100} యొక్క ఫలిత సంఖ్యలో ఒకట్ల స్థానంలోని అంకె ఏది?

సాధన $6^1 = 6$

$6^2 = 36$

$6^3 = 216$

$6^4 = 1296$

....

....

6^n రూపంలో నున్న ఏ ధనపూర్ణ సంఖ్యయైనా 6తో అంతమగును.

$\therefore$ 6^{100} లోని ఒకట్ల స్థానములోని అంకె = 6

7. కింది అకరణీయ సంఖ్యలను దశాంశ రూపంలో రాయండి. ఇందులో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతంకాని ఆవర్తన దశాంశారో తెలుపండి.

i) $\frac{3}{8}$

i) $\frac{3}{8}$

సాధన

```
8) 3 0   (0.375
   2 4
  ---------
     6 0
     5 6
    --------
       4 0
       4 0
     --------
        0
     --------
```

$\therefore \frac{3}{8} = 0.375$

శేషము నున్న కావున $\frac{3}{8}$ అంతమయ్యే దశాంశము.

ii) $\frac{229}{400}$

సాధన. 400) 2290 (0.5725
2000

2900
2800

1000
800

2000
2000

0

$$\therefore \frac{229}{400} = 0.5725$$

శేషము సున్న కావున $\frac{229}{400}$ అంతమయ్యే దశాంశము.

iii) $4\frac{1}{5} = \frac{21}{5}$

సాధన. $4\frac{1}{5} = \frac{21}{5}$

5) 2 1 (4.2
2 0
----
1 0
1 0

0

$$4\frac{1}{5} = 4.2$$

$\therefore$ శేషము సున్న కావున $4\frac{1}{5}$ అంతమయ్యే దశాంశము.

iv) $\frac{2}{11}$

సాధన. 11) 2 0 (0.181818
1 1
----
9 0
8 8

20
11

90
88

21
11

90
88

2

$\frac{2}{11} = 0.181818............ = 0.\overline{18}$

$\therefore \frac{2}{11}$ అంతం కాని ఆవర్తన దశాంశము.

v) $\frac{8}{125}$

సాధన. 125) 8 0 0 (0.064
750

500
500

0

$\therefore$ శేషము సున్న కావున $\frac{8}{125}$ అంతమయ్యే దశాంశము.

2. భాగాహార ప్రక్రియ లేకుండానే క్రింది అకరణీయ సంఖ్యలలో వేటిని అంతమయ్యే దశాంశాలుగా రాయగమో, అంతంకాని ఆవర్తన దశాంశాలుగా రాయగలమో తెలపండి.

i) $\frac{13}{3125}$ ii) $\frac{11}{12}$ iii) $\frac{64}{455}$ iv) $\frac{15}{1600}$ v) $\frac{29}{343}$

vi) $\frac{23}{2^3 5^2}$ vii) $\frac{129}{2^2 5^7 7^5}$ viii) $\frac{9}{15}$ ix) $\frac{36}{100}$ x) $\frac{77}{210}$

సాధన. i) $\frac{13}{3125} = \frac{13}{5\times5\times5\times5\times5}$

$= \frac{13}{5^5} \rightarrow$ అంతమయ్యే దశాంశము

ii) $\frac{11}{12} = \frac{11}{2 \times 2 \times 3} = \frac{11}{2^2\ 3^1} \rightarrow$ అంతం కాని ఆవర్తన దశాంశము

iii) $\frac{64}{455} = \frac{64}{5 \times 7 \times 13} \rightarrow$ అంతం కాని ఆవర్తన దశాంశము

iv) $\frac{15}{1600} = \frac{15}{2^6 \times 5^2} \rightarrow$ అంతమయ్యే దశాంశము

v) $\frac{29}{343} = \frac{29}{7 \times 7 \times 7} = \frac{29}{7^3} \rightarrow$ అంతంకాని ఆవర్తన దశాంశము

vi) $\frac{23}{2^3\ 5^2} \rightarrow$ అంతమయ్యే దశాంశము

vii) $\frac{129}{2^5\ 5^7\ 7^5} \rightarrow$ అంతం కాని ఆవర్తన దశాంశము

viii) $\frac{9}{15} = \frac{9}{3 \times 5} = 0.6 \rightarrow$ అంతమయ్యే దశాంశము

ix) $\frac{36}{100} = 0.36 \rightarrow$ అంతమయ్యే దశాంశము

x) $\frac{77}{210} = \frac{77}{2 \times 3 \times 5 \times 7} \rightarrow$ అంతం కాని ఆవర్తన దశాంశము.

3. సిద్ధాంతం 1.1 నుఅనుసరించి కింది అకరణీయ సంఖ్యల యొక్క దశాంశ రూపాన్ని తెలపండి.

i) $\frac{13}{25}$ ii) $\frac{15}{16}$ iii) $\frac{23}{2^3 . 5^2}$

iv) $\frac{7218}{3^2 . 5^2}$ v) $\frac{143}{110}$

సాధన. i) $\frac{13}{25} = \frac{13}{5 \times 5} = \frac{13 \times 2^2}{5 \times 5 \times 2^2} = \frac{13 \times 4}{5^2 \times 2^2} = \frac{52}{10^2} = 0.52$

ii) $\frac{15}{16} = \frac{15}{2 \times 2 \times 2 \times 2} = \frac{15}{2^4} = \frac{15 \times 5^4}{2^4 \times 5^4} = \frac{15 \times 625}{(10)^4} = \frac{9375}{(10)^4} = 0.9375$

iii) $\frac{23}{2^3\ 5^2} = \frac{23 \times 5}{2^3\ 5^2 \times 5} = \frac{115}{2^3\ 5^3} = \frac{23 \times 5}{2^3\ 5^2 \times 5} = \frac{115}{2^3\ 5^3} = 0.115$

iv) $\frac{7218}{3^2\ 5^2} = \frac{7218}{9 \times 25} = \frac{7218}{225} = 32.08$

v) $\frac{143}{110} = 1.3$

4. కింది కొన్ని వాస్తవ సంఖ్యల దశాంశ రూపాలు ఇవ్వబడినవి. ప్రతి సందర్భంలోనూ ఇవ్వబడిన సంఖ్య అకరణీయమో కాదో తెలపండి. ఆ సంఖ్య అకరణీయమై ఉండి $\frac{p}{q}$ రూపంలో రాయగలిగితే q యొక్క ప్రధాన కారణాంకాలను గూర్చి నీవు ఏమి చెప్పగలవు?

i) 43.123456789

ii) 0.120120012000120000....

iii) $43.\overline{123456789}$

సాధన. i) 43. 123456789 $\rightarrow$ Rational

ii) 0.120120012000120000......... $\rightarrow$ కరణీయ సంఖ్య

iii) $43.\overline{123456789}$ $\rightarrow$ అకరణీయ సంఖ్య.

5. క్రింది వానిని కరణీయ సంఖ్యలుగా నిరూపించండి.

i) $\frac{1}{\sqrt{2}}$

సాధన. $\frac{1}{\sqrt{2}}$ ను ఒక అకరణీయ సంఖ్య అనుకొందాము.

$\frac{1}{\sqrt{2}} = \frac{a}{b}$, ఇందులో a మరియు b పరస్పర ప్రధానాంకాలు $b \neq 0$ గా తీసుకుందాం.

క్రమంలో అమర్చగా,

$\Rightarrow \frac{1}{\sqrt{2}} = \frac{a}{b}, \quad \sqrt{2}\ a = b$

ఇక్కడ a మరియు b లు పూర్ణసంఖ్యలు, $\frac{b}{a}$ ఒక అకరణీయ సంఖ్య కావున $\sqrt{2}$ కరణీయ సంఖ్య.

కానీ $\frac{1}{\sqrt{2}}$ ఒక అకరణీయ సంఖ్యగా తీసుకున్నాము.

ఇది విరుద్ధం.

ii) $\sqrt{3}+\sqrt{5}$

సాధన. $\sqrt{3}+\sqrt{5}$ అనేది ఒక అకరణీయ సంఖ్య అని ఊహించండి.

$\sqrt{3}+\sqrt{5} = \frac{a}{b}$, ఇందు a, b లు పూర్ణ సంఖ్యలు మరియు $b \neq 0$ అని తీసుకోండి.

కావున $\sqrt{3} = \frac{a}{b} - \sqrt{5}$

ఇరువైపులా వర్గం చేయగా మనకు

$3 = \frac{a^2}{b^2} + 5 - 2\frac{a}{b}\sqrt{5}$

క్రమంలో అమర్చగా

$$\frac{2a}{b}\sqrt{5}=\frac{a^2}{b^2}+5-3\,;\ \frac{2a}{b}\sqrt{5}=\frac{a^2}{b^2}+2$$

$$\frac{2a\sqrt{5}}{b}=\frac{a^2+2b^2}{b^2};\sqrt{5}=\frac{a^2+2b^2}{2ab}$$

a, b లు పూర్ణ సంఖ్యలు కావున, $\frac{a^2+2b^2}{2ab}$ అనేది ఒక అకరణీయసంఖ్య. ఇదే విధంగా $\sqrt{5}$ కూడా ఒక అకరణీయ సంఖ్య అవుతుంది.

ఇది విరుద్ధం.

$\therefore\ \sqrt{3}+\sqrt{5}$ అనేది ఒక కరణీయ సంఖ్య అగును.

iii) $6+\sqrt{2}$

సాధన. $6+\sqrt{2}$ అనేది ఒక అకరణీయ సంఖ్య అని ఊహించండి.

$6+\sqrt{2}=\frac{a}{b}$, ఇందు a, b లు పూర్ణ సంఖ్యలు మరియు ($b \neq 0$) అని తీసుకోండి.

కావున $6-\frac{a}{b}=\sqrt{2}$

క్రమంలో అమర్చగా $6-\frac{a}{b}=\frac{6b-a}{b}$

a, b లు పూర్ణ సంఖ్యలు కావున, $6-\frac{a}{b}$ ఒక అకరణీయ సంఖ్య.

$\therefore\sqrt{2}$ అనేది అకరణీయ సంఖ్య అవుతుంది. ఇది విరుద్ధం.

$\therefore\ 6+\sqrt{2}$ అనేది అకరణీయ సంఖ్య అవుతుంది.

iv) $\sqrt{5}$

సాధన. $\sqrt{5}$ అనేది ఒక అకరణీయ సంఖ్య అని ఊహించండి.

$\sqrt{5}=\frac{a}{b}$ ఇందు a, b లు పూర్ణసంఖ్యలు మరియు $(b\neq 0)$ అని తీసుకోండి.

a, b లు పూర్ణ సంఖ్యలు కావున, $\frac{a}{b}$ ఒక అకరణీయ సంఖ్య.

$\therefore\sqrt{5}$ అనేది అకరణీయ సంఖ్య అవుతుంది.

ఇది విరుద్ధం.

$\therefore\sqrt{5}$ అనేది కరణీయ సంఖ్య అవుతుంది.

v) $3+2\sqrt{5}$

సాధన. $3+2\sqrt{5}=\frac{a}{b}$ ఇందు a, bలు పూర్ణ సంఖ్యలు మరియు ($b \neq 0$) అని తీసుకోండి.

కావున $\therefore 3+2\sqrt{5}=\frac{a}{b}$

$2\sqrt{5}=\frac{a}{b}-3;\ 2\sqrt{5}=\frac{a-3b}{b}$

$\therefore \sqrt{5} = \frac{a-3b}{2b}$

a, bలు పూర్ణ సంఖ్యలు కావున, $\frac{a-3b}{2b}$ ఒక అకరణీయ సంఖ్య.

కావున $\sqrt{5}$ అనేది ఒక అకరణీయ సంఖ్య అవుతుంది. ఇది విరుద్ధం.

$3+2\sqrt{5}$ అనేది కరణీయ సంఖ్య అవుతుంది.

2. p, q లు ప్రధానాంకాలు అయితే $\sqrt{p}+\sqrt{q}$ ఒక కరణీయ సంఖ్య అని నిరూపించండి.

సాధన. $\sqrt{p}+\sqrt{q}$ ఒక అకరణీయ సంఖ్య అని ఊహించండి.

$\sqrt{p}+\sqrt{q}=\frac{a}{b}$ అనుకుందాం, $\frac{a}{b}$ ఒక అకరణీయ సంఖ్య మరియు $b \neq 0$

$\therefore \sqrt{p} = \frac{a}{b}-\sqrt{q}$

ఇరువైపులా వర్గం చేయగా,

$\left(\sqrt{p}\right)^2 = \left(\frac{a}{b}-\sqrt{q}\right)^2,\ p = \frac{a^2}{b^2}+q^2-\frac{2a}{b}\sqrt{q}$

క్రమంలో అమర్చగా

$\frac{2a}{b}\sqrt{q} = \frac{a^2}{b^2}+q-p\,;$

$\frac{2a}{b}\sqrt{q} = \frac{a^2+b^2\ q-pb^2}{b^2}$

$\sqrt{q} = \frac{a^2+b^2\ q-pb^2}{2ab}$

a, b లు రెండూ పూర్ణ సంఖ్యలు మరియు $\frac{a^2+b^2\ q-pb^2}{2ab}$ ఒక అకరణీయ సంఖ్య కావున $\sqrt{q}$ అనేది ఒక అకరణీయ సంఖ్య.

ఇది విరుద్ధం. కావున $\sqrt{p}+\sqrt{q}$ ఒక కరణీయ సంఖ్య.

3. కింది వాని విలువలను కనుగొనండి.

సాధన. i) $\log_{25}5$

$\log_{25}5 = x$ అనుకొనుము.

దీని ఘాతరూపము $25^x = 5$

$\Rightarrow (5^2)^x = 5 \Rightarrow 5^{2x} = 5^1$

$\Rightarrow 2x = 1 \Rightarrow x = \frac{1}{2}$

II రెండవ పద్ధతి:

$\log^5{}_{25} = \log^5{}_{5^2} = \frac{1}{2}\log^5{}_5 \quad (\log^{x^m}{}_{x^n} = \frac{m}{n}\log_x{}^x)$

$= \frac{1}{2} \times 1 = \frac{1}{2}$

ii) $\log_{81}3$

$\log_{81}3 = x$ అనుకొనుము.

దీని ఘాతరూపము $81^x = 3$

$\Rightarrow (3^4)^x = 3 \Rightarrow 3^{4x} = 3^1$

$\Rightarrow 4x = 1 \Rightarrow x = \frac{1}{4}$

iii) i) $\log_2\left(\frac{1}{16}\right)$

$\log_2\left(\frac{1}{16}\right) = x$ అనుకొనుము

దీని ఘాతాంకరూపము $2^x = \frac{1}{16}$

$\Rightarrow 2x = \frac{1}{2^4} \quad \Rightarrow 2^x = 2^{-4}$

$\Rightarrow x = -4$

iv) $\log_7 1$

$\log_7 1 = x$ అనుకొనుము.

దీని ఘాతాంకరూపము $7^x = 1$

$\Rightarrow 7^x = 7^0 \quad \Rightarrow x = 0$

v) $\log_x \sqrt{x}$

$\log_x \sqrt{x} = y$ అనుకొనుము.

దీని ఘాతాంకరూపము $x^y = \sqrt{x}$

$\Rightarrow x^y = x^{\frac{1}{2}} \quad \Rightarrow y = \frac{1}{2}$

vi) $\log_2 512$

$\log_2 512 = x$ అనుకొనుము.

దీని ఘాతాంకరూపము $2^x = 512$

$\Rightarrow 2^x = 2^9 \quad \Rightarrow x = 9$

vii) $\log_{10} 0.01$

$\log_{10} 0.01 = x$ అనుకొనుము.

దీని ఘాతాంకరూపము $10^x = 0.01$

$$\Rightarrow 10^x = \frac{1}{100} \Rightarrow 10^x = \frac{1}{10^2}$$

$$\Rightarrow 10^x = 10^{-2} \Rightarrow x = -2$$

viii) $\log_{\frac{2}{3}}\left(\frac{8}{27}\right)$

$\log_{\frac{2}{3}}\left(\frac{8}{27}\right) = y$ అనుకొనుము

దీని ఘాతాంకరూపము

$$\left(\frac{2}{3}\right)^y = \frac{8}{27} \Rightarrow \left(\frac{2}{3}\right)^y = \frac{2^3}{3^3}$$

$$\Rightarrow \left(\frac{2}{3}\right)^y = \left(\frac{2}{3}\right)^3 \Rightarrow y = 3$$

ix) $2^{2+\log_2 3}$

సాధన. $2^{2+\log_2 3} = 2^2 \text{ x } 2^{2+\log_2 3}$

$= 4 \text{ x } 2^{\log_2 3}$

$= 4 \text{ x } 3$

$= 12$

(i) $a^{m+n} = a^m \text{ x } a^n$

(ii) $a^{\log_a N} = N$

2. కింది వానిని log N రూపంలోనికి సూక్ష్మీకరించి N విలువను కనుగొనండి. (మీరు సంవర్గమాన భూమిగా 10ని తీసుకోవచ్చు. కాని ఏ భూమికైననూ ఫలితాలు తుల్యమవుతాయి.

i) log 2 + log 5 ii) log 16 - log 2 iii) 3 log4

iv) 2 log 3 - 3 log 2 v) log 10 + 2 log 3 - log 2

సాధన. i) log 2 + log5 = log (2 x 5) = log 10 ($\therefore$ log x + log y = log xy)

ii) $\log 16 - \log 2 = \log\left(\frac{16}{2}\right) = \log 8$ ($\therefore \log x - \log y = \log\left(\frac{x}{y}\right)$)

iii) 3 log 64^4 = log 4^3 = log 64 ($\therefore$ m log x = log x^m)

iv) 2 log 3 - 3 log 2

= 2 log 3 - 3 log 2 = log 3^2 - log 2^3 ($\therefore$ m log x = log x^m)

$= \log 9 - \log 8 = \log\left(\frac{9}{8}\right)$ ($\therefore \log x - \log y = \log \frac{x}{y}$)

v) $\log 10 + 2\log 3 - \log 2$

$= \log 10 + \log 3^2 - \log 2$ ($\therefore m\log x = \log x^m$)

$= \log 10 + \log 9 - \log 2$

$= \log (10 \times 9) - \log 2$ ($\therefore \log x + \log y = \log xy$)

$= \log 90 - \log 2 = \log \frac{90}{2} = \log 45.$ ($\therefore \log x - \log y = \log \frac{x}{y}$)

3. $x = \log_2 3$ మరియు $y = \log_2 5$ అని ఇవ్వబడిన కిందివాటి విలువలను x మరియు y లలో తెలపండి.

(i) $\log_2 15$

సాధన. $\log_2 15 = \log_2 (3 \times 5)$

$= \log_2 3 + \log_2 5$

$= x + y$

$\because \log_a xy = \log_a x + \log_a y$

$\log_2 3 = x$ మరియు $\log_2 5 = y$ అని ఇవ్వబడినవి.

(ii) $\log_2 7.5$

సాధన. $\log_2 7.5 = \log_2 \frac{15}{2}$

$= \log_2 15 - \log_2 2$ ($\log_a \frac{x}{y} = \log_a x - \log_a y$)

$= \log_2 (3 \times 5) - \log_2 2$

$= \log_2 3 + \log_2 5 - \log_2 2$

$= x + y - 1$

iii) $\log_2 60$

సాధన. $\therefore \log_a xyz = \log_a x + \log_a y + \log_a z$

$\log_2 60 = \log_2 (3 \times 4 \times 5)$

$= \log_2 3 + \log_2 4 + \log_2 5$

$= \log_2 3 + \log_2 2^2 + \log_2 5$

$\therefore \log_a x^n = n\log_a x$

$= \log_2 3 + 2\log_2 2 + \log_2 5$

$= x + 2 \times 1 + y$

$= x + 2 + y$

$= 2 + x + y$

iv) $\log_2 6750$

సాధన. $\log_2 6750 = \log_2 (2 \times 3^3 \times 5^3)$

$= \log_2 2 + \log_2 3^3 + 3\log_2 5^3$

$= \log_2 2 + 3\log_2 3 + 3\log_2 5$

$= 1 + 3x + 3y$

$$\begin{array}{r|l}
2 & 6750 \\ \hline
3 & 3375 \\ \hline
3 & 1125 \\ \hline
3 & 375 \\ \hline
5 & 125 \\ \hline
5 & 25 \\ \hline
5 & 5 \\ \hline
 & 1
\end{array}$$

4. కింది వానిని విస్తరించి రాయండి.

i) $\log 1000$ (ii) $\log \left[\frac{128}{625}\right]$ (iii) $\log x^2y^3z^4$ iv) $\log \frac{p^2q^3}{r}$

v) $\log \sqrt{\frac{x^3}{y^2}}$

సాధన. i) $\log 1000 = \log (2^3 \times 5^3)$

$= \log 2^3 + \log 5^3)$

$(\therefore \log xy = \log x + \log y)$

$= 3 \log 2 + 3 \log 5$

$(\therefore \log x^m = m \log x)$

$= 3 (\log 2 + \log 5)$

ii) $\log \left[\frac{128}{625}\right] = \log 128 - \log 625$

$(\therefore \log \frac{x}{y} = \log x - \log y)$

$= \log (2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2) - \log (5 \times 5 \times 5 \times 5)$

$= \log 2^7 - \log 5^4 = 7 \log 2 - 4 \log 5$

$(\therefore \log x^m = m \log x)$

iii) $\log x^2y^3z^4 = \log x^2 + \log y^3 + \log z^4$

$= 2\log^x + 3 \log^y + 4 \log z$

$(\therefore \log x^m = m \log x)$

iv) $\log \frac{p^2q^3}{r} = \log (p^2q^3) - \log r$

$= \log p^2 + \log q^3 - \log r$

$(\therefore \log xy = \log x + \log y)$

$= 2 \log p + 3 \log q - \log r$

v) $\log \sqrt{\frac{x^3}{y^2}} = \log \left(\frac{x^3}{y^2}\right)^{\frac{1}{2}} = \frac{1}{2} \log \left(\frac{x^3}{y^2}\right)$

$(\therefore \log x^m = m \log x)$

$= \frac{1}{2}$ [log x^3 - log y^2)

$(\therefore \log \frac{x}{y} = \log x - \log y)$

$= \frac{1}{2}$ [3 log x - 2 log y]

$(\therefore \log x^m = m \log x)$

5. $x^2 + y^2 = 25xy$ అయిన $2 \log (x+y) = 3 \log 3 + \log x + \log y$ అని నిరూపించండి.

సాధన. $x^2 + y^2 = 25\,xy$

ఇరువైపులా 2 xy కలుపగా

$x^2 + y^2 + 2xy = 25xy + 2xy$

$(x + y)^2 = 27xy$

ఇరువైపులా 'log' తీసుకొనగా

$\log (x + y)^2 = \log (27xy)$

$2 \log (x+y) = \log 27 + \log x + \log y$

$2 \log (x + y) = \log 3^3 + \log x + \log y$

$2 \log (x + y) = 3 \log 3 + \log x + \log y$

6. $\log \left(\frac{x+y}{3}\right) = \frac{1}{2}$ (log x + log y) అయిన $\frac{x}{y} + \frac{y}{x}$ విలువను కనుగొనండి.

సాధన. $\log \left(\frac{x+y}{3}\right) = \frac{1}{2}(\log x + \log y)$

$\log \left(\frac{x+y}{3}\right) = \frac{1}{2}(\log xy)$

$\log \left(\frac{x+y}{3}\right) = (\log xy)^{\frac{1}{2}}$

$\therefore \left(\frac{x+y}{3}\right) = (xy)^{\frac{1}{2}}$

ఇరువైపులా వర్గము చేయగా

$\left(\frac{x+y}{3}\right)^2 = \left[(xy)^{\frac{1}{2}}\right]^2$

$\frac{x^2 + y^2 + 2xy}{9} = xy$

$x^2 + y^2 + 2xy = 9xy$

$x^2 + y^2 = 9xy - 2xy$

$x^2 + y^2 = 7xy$

ఇరువైపులా xy తో భాగించగా

$$\frac{x^2+y^2}{xy} = \frac{7xy}{xy} \Rightarrow \frac{x^2}{xy} + \frac{y^2}{xy} = 7$$

$$\frac{x}{y} + \frac{y}{x} = 7$$

7. $(2.3)^x = (0.23)^y = 1000$ అయిన $\frac{1}{x}, \frac{1}{y}$ విలువను కనుగొనండి.

సాధన. $(2.3)^x = (0.23)^y = 1000$

$(2.3)^x = 1000;$ $\quad$ $(0.23)^y = 1000$

$(2.3)^x = 10^3;$ $\quad$ $(0.23)^y = 103$

$2.3 = 10^{\frac{3}{x}};$ $\quad$ $0.23 = 10^{\frac{3}{y}}$

$2.3 = 10^{\frac{3}{x}};$ $\quad$ $\frac{23}{10} = 10^{\frac{3}{y}}$

$2.3 = 10^{\frac{3}{y}} \text{ x } 10^1$

$= 10^{\frac{3}{y}+1}$

$$\therefore\ 10^{\frac{3}{x}} = 10^{\frac{3}{y}+1}$$

$$\frac{3}{x} = \frac{3}{y} + 1$$

$$3\left(\frac{1}{x}\right) = 3\left(\frac{1}{y} + \frac{1}{3}\right)$$

$$\left(\frac{1}{x}\right) = \left(\frac{1}{y} + \frac{1}{3}\right)$$

$$\frac{1}{x} = \frac{1}{y} + \frac{1}{3}$$

$$\therefore \frac{1}{x} - \frac{1}{y} = \frac{1}{3}$$

8. $2^{x+1} = 3^{1-x}$ అయిన x విలువను కనుగొనండి.

సాధన. $2^{x+1} = 3^{1-x}$

$$2^x \,.\, 2 = 3 \,.\, 3^{-x}$$

$$2^x \,.\, 2 = 3 \,.\, \frac{1}{3^x}$$

$$2^x \,.\, 3^x = \frac{3}{2}$$

$(2 \text{ x } 3)^x = \frac{3}{2}$

ఇరువైపులా 'log' తీసుకొనగా

$\log (2x3)^x = \log \frac{3}{2}$

$x \log (2x3) = \log 3 - \log 2$

$x [\log 2 + \log 3] = \log 3 - \log 2$

$\therefore x = \frac{\log 3 - \log 2}{\log 2 + \log 3}$

9. (i) log 2 అకరణీయ సంఖ్యనా లేదా కరణీయ సంఖ్యనా? మీ సమాధానాన్ని సమర్థించండి.

సాధన. log 2 ఒక అకరణీయ సంఖ్య

$\log a^x = x \log a$

(ii) log 100 అకరణీయ సంఖ్యనా లేదా కరణీయ సంఖ్యనా? మీ సమాధానాన్ని సమర్థించండి.

సాధన. log 100 ఒక అకరణీయ సంఖ్య

$\log 100 = \log 10^2 = 2 \log 10$

ఆధారము 10 అయిన

$2 \log_{10} 10 = 2 \text{ x } 1 = 2$

ఆలోచించి, చర్చించి, రాయండి

1. పై 'ఇవి చేయండి' లోని q మరియు r ల స్వభావము ఏమిటి?

సాధన. q మరియు r లు ధన పూర్ణ సంఖ్యల జతలు.

2. 1.2 మరియు 0.12 ల గ.సా.భా.ను మీరు కనుగొనగలరా? మీ జవాబును సమర్థించండి.

సాధన. 1.2 మరియు 0.12 ల గ.సాభాను కనుగొనలేము. గ.సా.భా ను ధనపూర్ణ సంఖ్యలకు మాత్రమే కనుగొనగలము.

3. యూక్లిడ్ భాగాహార న్యాయంలోని $a = bq + r$ లో $r=0$ అయిన a, b మరియు q మధ్య సంబంధం ఏమిటి?

సాధన. $a = bq + 0$ లో $r=0$

$r = 0$ అయిన $a = bq$

b, a ని భాగించును

b, a కి కారణాంకము.

4) $y=2^x$, $y=4^x$, $y=8^x$ మరియు $y=10^x$ లను ఒకే గ్రాఫ్‌పై గీచి మీ పరిశీలనలను తెల్పండి.

సాధన. $y=2^x$

x	0	1	2	3	4	5	6
y	1	2	4	8	16	32	64



$y=4^x$

x	0	1	2	3	4	5
y	1	4	16	64	256	1024

$y=8^x$

x	0	1	2	3	4	5
y	1	8	64	512	4096	32769

$y=10^x$

x	0	1	2	3	4	5
y	1	10	100	1000	10000	100000

పరిశీలనాంశాలు:

(i) $y=2^x$, $y=4^x$, $y=8^x$ మరియు $y=10^x$ గ్రాఫ్‌లను పరిశీలించిన y యొక్క విలువ ఎల్లప్పుడూ ధనాత్మకంగానే ఉంటుంది.

(ii) వీటిని సూచించు వక్రాలు x-అక్షాన్ని ఎప్పుడూ ఖండించుకోవు.

(iii) ఈ వక్రాలన్నీ (0,1) బిందువు గుండా పోవుచున్నవి.

$y=a^x$ లో y, a మరియు x ల స్వభావమేమిటి? y యొక్క విలువ ఇచ్చినప్పుడు దాని అనురూప x విలువను ఎల్లప్పుడూ కనుగొనగలమా? మీ సమాధానాన్ని సమర్థించండి.

సాధన. $y=a^x$ లో y, a మరియు x లన్నీ ధనసంఖ్యలు.

x విలువ మారుతున్నకొలది y విలువ గణనీయంగా మారుతుంది.

y యొక్క విలువ ఇచ్చినపుడు దాని అనురూప x విలువను నిర్ణయించడం కష్టమవుతుంది.

